కేసీఆర్ బీమా పేదలకు ఎంతో ధీమా

బీఆర్ఎస్ నాయకుడు అనిల్‌కుమార్

కాశీబుగ్గ, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీమా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ధీమా అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ అన్నారు. ఆదివారం పైడిపల్లిలో భద్రకాళి యూత్ కమిటీ సభ్యులకు వరంగల్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జన్ను రాజయ్య ఆధ్వర్యంలో టీ షర్టులు పంపిణీ చేశారు. సమిష్టి కృషితో యువత దేవీనవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని సూచించారు. యూత్ సభ్యులు సామాజిక సేవ లో ముందుండాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో అనుకూలంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు బడుగుల బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేస్తే సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అభివృద్ధిని చూసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంద కవిత, సుభాశ్, జన్ను రాజ్‌కుమార్, కొత్తకొండ కృష్ణ, జన్ను శంకర్, ఉప్పుల రవి, వరుణ్, కిట్టు, కన్నెబోయిన నాగరాజు, వడ్డేమానుకోట శంకర్, కంది అఖిల్, మడూరి సురేశ్, బొల్లం రాకేశ్, కలిమి శ్రీకాంత్, జన్ను సారంగపాణి(జేఎస్పీ)లు పాల్గొన్నారు.

టీషర్ట్స్ పంపిణీ చేస్తున్న జన్ను అనిల్‌కుమార్

అన్ని వర్గాలకు మేలు కలిగేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో

- 55 డివిజన్ కార్పొరేటర్ రజిత
- భీమారంలో ఎమ్మెల్యే రమేశ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

భీమారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జక్కు రజిత, నాయకులు

హసన్‌పర్తి, అక్టోబర్ 15 : ఆదివారం సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించేలా ఉందని గ్రేటర్ 55 డివిజన్ కార్పొరేటర్ జక్కు రజితావెంకటేశ్వర్లు సూచించారు. 55డివిజన్ పరిధిలోని భీమారం, రామారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ గెలుపుకోసం కార్పొరేటర్ రజితావెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా సీఎం కేసీఆర్ కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేశారని చెప్పారు. ప్రజలు కేసీఆర్‌ను దీవించి మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. మాట ఇచ్చిండంటే చేసి చూపెట్టే సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు చెప్పే తప్పుడు ప్రచారాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, గ్రామ మహిళా అధ్యక్షురాలు సంగాల సరోజన, నాయకులు గాజాల గోవర్ధన్, భగత్, రాహుల్, సుమతి, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో 'అరూరి' గెలుపు ఖాయం

ఐనవోలు, అక్టోంబర్ 15 : రాబోయే ఎన్నికల్లో వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 100ఓట్ల ఇన్‌చార్జీల ప్రత్యేక సమావేశంలో భాగంగా మండలంలోని వనమాలకనపర్తి, ముల్కలగూడెం గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షు డు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో అరూరి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం డోర్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

నాగారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

హసన్‌పర్తి, అక్టోబర్ 15 : మండలంలోని నాగారం, సీతానాగారం, సూధన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా సీఎం కేసీఆర్ కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. ప్రజలు మూడోసారి దీవించి ఎమ్మెల్యే రమేశ్‌ను అధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సునీత, వైస్ఎంపీపీ బండా రత్నాకర్ రెడ్డి, ఫాక్స్ వైర్మన్ జక్కు రమేశ్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొండపాక సుకన్యారఘు, ఎంపీటీసీ సుమతి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గులాబీ శ్రేణులు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయపర్తి, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించిన నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో ఆ పార్టీ నేతలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో పార్టీ ప్రకటించిన మేనిఫేస్టోలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు చెప్పారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు మరోమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. జడ్పీటీసీ రంగు కుమార్, మండల నాయకులు పూసమధు, ఎండీ నయీం, గబ్బెట బాబు, వనజారాణి, ప లు గ్రామాల సర్పంచులు గారె నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, భూక్యా జగన్‌నాయక్, లేతాకుల యాదవరెడ్డి, గాదె రవీందర్‌రెడ్డి, జాజునాయక్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఉండాడి సతీశ్‌కుమార్, ఉబ్బని సింహాద్రి పాల్గొన్నారు.

ఇన్‌చార్జీలు క్రియాశీలకంగా పనిచేయాలి

- బీఆర్ఎస్ నాయకుడు పూజారి రఘు
- ముఖ్యనాయకులతో సమావేశం

బండౌతాపురంలో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

వర్ధన్నపేట, అక్టోబర్ 15 : వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ, బూత్ ఇన్‌చార్జీలు క్రియాశీలకంగా పనిచేయాలని బీఆర్ఎస్ నాయకుడు పూజారి రఘు కోరారు. మండలంలోని బండౌతాపురం గ్రామంలో జరిగిన బూత్ ఇన్‌చార్జీలు పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అరూరి రమేశ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాకముందు బండౌతాపురం చెరువులో సాగునీరు లేకపోవడం తో పంటలు పండక గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. తాగునీటికి కూడా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు. కానీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ విశేషంగా కృషి చేసి చెరువుకు మరమ్మతులు చేసి సాగునీటి, తాగునీటి సమస్యను పరిష్కరించారని తెలిపారు. పేదల కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా ప్రతీ కార్యకర్త నిలువాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మరుపట్ల సురేశ్, నాయకుడు సాయి పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డిని సత్కరిస్తున్న సర్పంచ్, గ్రామపెద్దలు

రవీందర్‌రెడ్డికి డాక్టరేట్

వర్ధన్నపేట, అక్టోబర్ 15 : మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన మామిడాల రవీందర్‌రెడ్డి డాక్టరేట్ అందుకున్నారు. శ్రీచైతన్య కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న రవీందర్‌రెడ్డి డాక్టర్ అపర్ణ, డాక్టర్ సోలోమోన్, సుందర్‌రాజ్‌ల సహకారంతో 'మల్టీ కంపోనెంట్ వన్‌పాట్ సింథసిస్ ఆఫ్ నోవెల్ డీహైడ్రో పిరమిడిన్ డెరివేటివ్స్ ఆఫ్ పాసిబుల్ బయోలాజికల్ ఏజెంట్స్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశాడు. దీంతో జేఎన్‌టీయూ ఉన్న తస్థాయి అధికారులు రవీందర్‌రెడ్డి పరిశోధనలను పరిశీలించి డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. గ్రామ సర్పంచ్ మంద సతీశ్, ఇతర గ్రామ పెద్దలు రవీందర్‌రెడ్డితోపాటు ఆయన తండ్రి నారాయణరెడ్డిలను ఆదివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఉత్సాహంగా సాగుతున్న జోనల్ క్రీడా పోటీలు

రాయపర్తి, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ ఇనిస్టిట్యూషన్స్ 9వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ 2023-2024 క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలోని 14సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకులాలకు చెందిన 1190 మంది క్రీడాకారిణులు 19రకాల ఆటల పోటీల్లో భాగస్వాములవుతున్నారు. కాగా ఆదివారం గురుకులంలోని క్రీడా మైదానంలో వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, ఫుట్‌బాల్, టెన్నికాయిట్ (డబుల్), చదరంగం, క్యారమ్స్, లాంగ్‌జంప్, హైజంప్, షార్ట్‌పుట్, డిస్కస్‌త్రో, కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్‌లలో పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించారు. ఈ క్రీడా పోటీలను గురుకుల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, దేవీ సునీలా ప్రభ, డా.వెంకటేశ్వర్లు, దేవిప్రసాద్, మహ్మద్ నాజియాబేగం, ప్రభావతి, కళమ్మ, హేమ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

దేవీ శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

మొదటి రోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

వర్ధన్నపేట, అక్టోబర్ 15 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతోపాటు ఇల్లంద, కట్రియాల గ్రామాల్లో దేవీనవరాత్రి ఉత్సవాలను యువకులు, గ్రామప్రముఖులు ప్రారంభించారు. ఇల్లంద దేవాలయ ఆవరణలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన తరువాత పండితులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన పలువురు దంపతులు అమ్మవారి పూజలో పాల్గొన్నారు. ఆదివారం అమ్మవారు శైలపుత్రిగా భక్తులకు దర్శనమిచ్చారు. రోజుకు ఒక అవతారంలో అమ్మవారిని అలంకరించేందుకు భక్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. పండితులు పూజాధి కార్యక్రమాలను పూర్తి చేసి భక్తులకు అమ్మవారి ఆశీర్వచనాలు అందజేశారు.

వర్ధన్నపేట : ఇల్లందలో పూజలో పాల్గొన్న భక్తులు

'శైల పుత్రి'అలంకరణలో భ్రమరాంబికాదేవి

ఐనవోలు, అక్టోంబర్ 15 : జానపదుల సంస్కృతీసంప్రదాలకు పెట్టింది పేరుగా నిలిచే ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాయలంలో ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబికాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 'శైల పుత్రి' అలంకరణతో భక్తులకు దర్శినమిచ్చారు. ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్యఅర్చకుడు పాతర్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది అర్చకులు, భక్తులు అర్చకుడు ఉప్పుల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్‌కుమార్, సిబ్బంది తాళ్లపల్లి శ్రీకాంత్, శంకపెల్లి రాజు, భక్తులు కాటబోయిన రవితేజ, భక్తులు అమ్మవారి దీక్ష స్వీకరణ చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఈవో అద్దెంకి నాగేశ్వర్‌రావు ఏర్పాటు పరిశీలించారు. కార్యక్రమంలో పాల్గొన్న అర్చకుడు ముఖ్య అర్చకుడు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తమశర్మ, విక్రాంత్ వినాయక్‌జోషి, అర్చకులు నరేశ్‌శర్మ, శ్రీనివాస్, దేవేందర్, ఆలయా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కడిపికొండలో..

మడికొండ : కడిపికొండ గ్రామంలోని చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి పూజ పుణ్యాహవచనం కలశస్థాపన పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు చేశారు. దేవాలయ పూజారి జగర్లపూడి శ్రీనివాసశర్మ మాట్లాడుతూ మంగళవారం గుమ్మడి కాయల పూజ, 19న చండీ హోమం, మహాన్నదానం, 20న సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.